

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 22 | నవంబర్ | 2025 పేజీలు : 8

# శతాబ్ది ముగింపు సభకు జన సన్నద్ధం



-ఉమ్మడి జిల్లాలో ప్రవేశించిన జాతాలు
-సరిహద్దుల వద్ద ఘన స్వాగతం
-జాతాల వెంట చాడ, తక్కెళ్లపల్లి, నెల్లికంటి, బాలనర్సింహా
- స్వాగతం పలికిన బాగం, సాబిర్‌పాషా, దండి సురేష్, జితేందర్ తదితరులు







భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవ ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు రాష్ట్ర ప్రజలను సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా ప్రారంభమైన ప్రచార జాతాలు శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోకి ప్రవేశించాయి. జోడేఘాట్ వద్ద ప్రారంభమైన ప్రచార జాతా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు వద్ద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించగా గద్వాల నుంచి ప్రారంభమైన మరో జాతా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి వద్ద ఖమ్మం జిల్లాలోకి ప్రవేశించింది. జిల్లా సరిహద్దుల వద్ద కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతాలకు ఘన స్వాగతం పలికారు. జోడే ఘాట్ జాతాకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ప్రజానాట్యమండలి పల్లె నర్సింహా కు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా నేతృత్వంలో రాజీవ్ నగర్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఖమ్మంజిల్లా సరిహద్దు పైనంపల్లి వద్ద గద్వాల జాతాకు నేతృత్వం వహిస్తున్న శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం, కార్యదర్శి వర్గ సభ్యులు బాల నర్సింహా, ప్రజా నాట్యమండలి శ్రీనివాస్ బృందానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, పలువురు జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర సమితి సభ్యులు స్వాగతం పలికారు. నేలకొండపల్లిలో మాజీ శాసన సభ్యులు కర్నాటి కృష్ణయ్యకు నివాళులర్పించిన తర్వాత జాతా నేలకొండపల్లి, ముదిగొండ మీదుగా ఖమ్మంకు చేరుకుంది. ఖమ్మంలో గిరిప్రసాద్ విగ్రహానికి, ముదిగొండలో అంబేద్కర్, భూ పోరాట అమర వీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వి. వెంకటాయపాలెం, కొణిజర్ల, వైరా, తల్లాడ, ఏన్కూరు మీదుగా జూలూరుపాడు దగ్గర భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించింది. ఇల్లందులో ప్రారంభమైన జాతా ఇల్లందు, టేకులపల్లి, ఇల్లందు క్రాస్ రోడ్డు, పాల్వంచ, బంజర, బూర్గంపాడు మీదుగా సారపాకకు చేరుకుంది. దారి పొడవునా కమ్యూనిస్టు శ్రేణులు జాతాలకు ఘన స్వాగతం పలికాయి. ఆయా ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి అమరులైన వారి స్మారక స్థూపాల వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో వందేళ్ల సుదీర్ఘ చరిత్రలో సిపిఐ సాధించిన విజయాలను తెలియజేస్తూ భవిష్యత్తు పోరాట అవసరాలను ప్రజలకు వివరించారు. జాతా కమ్యూనిస్టు ఉద్యమ శ్రేణుల్లో జోష్ నింపింది. కొత్తగూడెంలో జరిగిన ముగింపు సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు.

లోపలి పేజీల్లో

-ప్రజాపక్షం/ఖమ్మం

## షెడ్యూల్‌కు ముందే చీరల పంపిణీ

-సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు పూర్తి చేయండి : మంత్రి తుమ్మల



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఎన్నికల నోటిఫికేషన్ నాటికి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇంటికి వెళ్లి బొట్టుపెట్టి ఇందిరమ్మ చీర అందించాలని ఆయన సూచించారు. శుక్రవారం రఘునాథ పాలెం మండల

మిగతా 2లో..

## చైతన్య స్ఫూర్తి అందెశ్రీ

-ఘనంగా అందెశ్రీ సంస్మరణ సభ




ప్రజాపక్షం/ఖమ్మం : అందెశ్రీ ప్రజాకవి, వాగ్గేయ కారుడు అందెశ్రీ చైతన్య స్ఫూర్తి అని సామాజిక చైతన్యం కోసం తుదిశ్వాస వరకు కృషి చేసిన మహా నీయుడని పలువురు కొనియాడారు. అందెశ్రీ అభిమానులు, మిత్రబృందం ఆధ్వర్యంలో శుక్రవారం భక్తరామదాసు కళాక్షేత్రంలో సంస్మరణ సభ జరిగింది. సభలో ప్రొ॥ కాశీం మాట్లాడుతూ చదువులేని అందెశ్రీ సమాజాన్ని చదివాడని సమాజంలో

మిగతా 2లో..

# అమరులను స్మరిద్దాం.. పోరాటాలకు సన్నద్ధమవుదాం



**ప్రజాపక్షం/తల్లాడ :** భారత కమ్యూనిస్టు పార్టీలో జీవిత కాలం పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడి అమరులైన వారిని స్మరించుకుంటూ భవిష్యత్తు పోరాటాలకు సన్నద్ధమవుదామని శాసన మండలి సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు నెల్లి కంటి సత్యం పిలుపునిచ్చారు. గద్వాలలో ప్రారంభమైన జాతా శుక్రవారం తల్లాడ కేంద్రానికి చేరకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండాగా సిపిఐ పోరాటాలు నిర్వహించిందని ఆయన తెలిపారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం త్యాగాలమయమన్నారు. కమ్యూనిస్టు శ్రేణులు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే చారిత్రాత్మక సభకు తరలి రావాలన్నారు. ఈ జాతాకు నేతృత్వం వహిస్తున్న ఎం. బాలనర్సింహా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, రామాంజనేయులు, దండు ఆదినారాయణ, ఏనుగు గాంధీ, కూచిపూడి రవి, నాయకులు గాదె లక్ష్మి నారాయణ, రామలక్ష్మి , శ్రవణ్, నిమ్మటూరి రామకృష్ణ, వేము రాంబాబు, నర్సింహారావు, రమేష్, తమ్మారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్‌కు ముందే చీరల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)
పరిధిలోని వి. వెంకటాయపాలెంలో సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకానికి అనుసంధానంగా సబ్ స్టేషన్ నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. కామేపల్లి,రఘునాథపాలెం మండలంలోని చెరువులను వేసవి నాటికి నింపాలని తుమ్మల అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగును పెంచాలని ఆయిల్ పామ్‌తో పాటు అంతర్ పంటలను సాగు చేయాలన్నారు. గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ సంక్రాంతి నాటికి అందుబాటులోకి వస్తుందన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతతో జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, ట్రాన్స్‌కో ఎస్ఈ మహేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చైతన్య స్ఫూర్తి అందెశ్రీ

(మొదటిపేజీ తరువాయి)
నెలకొన్న పరిణామాలను అధ్యయనం చేసి అద్భుతమైన పాటలను రచించాడన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ రాసిన పాటలు అజరామరమన్నారు. ప్రజలను జాగృతం చేయడంలో అందెశ్రీ చేసిన కృషి ఆయన పాటల రూపంలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. జయజయహే తెలంగాణ అంటూ ఆయన రచించిన గేయం రాష్ట్ర గీతంగా ఉండటం సంతోషకరమని కాసీం తెలిపారు. ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకున్న అందెశ్రీ మార్గం అందరికి ఆదర్శమన్నారు. ఈ సభలో ప్రజా కళాకారులు అరుణోదయ విమలక్క, సోమన్న, అరుణోదయ నాగన్న, స్పర్శ భాస్కర్, బిచ్చాల తిరుమలరావు, దేవిరెడ్డి విజయ్, చిర్రా రవి, పమ్మి రవి తదితరులు పాల్గొన్నారు. ప్రజా కళాకారుల ఆటాపాట ఉర్రూతలూగించాయి. అందెశ్రీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# లక్కీ డ్రా పేరుతో మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**- కూపన్లు స్వాధీనం**
**- వివరాలు వెల్లడించిన సిఐ కరుణాకర్**



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఐదువందల రూపాయలు కట్టండి...మూపై లక్షల రూపాయల విలువైన ప్లాటు మీ సొంతం చేసుకోండి అంటూ లక్కి డ్రా పేరుతో నగర, జిల్లా వాసులను బురిడి కొట్టిస్తున్న ఓ కేటుగాడిని వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించిన వన్‌టౌన్ సిఐ కరుణాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన ఆలస్యం వినయ్‌కుమార్ అలియాస్ వినయ్ జిల్లా కేంద్రంలోని స్తంభాని నగర్‌కు నివాసం ఉంటున్నాడు. చింతకాని మండలం నేరడ గ్రామ సమీపంలో అదే గ్రామానికి చెందిన చింతల అనూష పేరున ఉన్న 563.24 గజాల స్థలాన్ని ఏడు లక్షలకు కొనుగోలు చేసి ఇరవై లక్షల రూపాయలకు కొనుగోలు చేసినట్లు ధర పెంచి తన తల్లి అలస్యం నాగమణి పేరున రిజిస్ట్రేషన్ చేయించాడు. అనంతరం అందులో మూడుగదుల రెకుల షెడ్ వేసి అమ్మకానికి పెట్టాడు. కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఓ పథకం రచించాడు. ఆప్రాంతానికి డిమాండ్ ఉందని తన స్థలానికి లక్షల్లో ధర వస్తుందని నమ్మించేందుకు రూ.500/ స్కిమ్ ప్రారంభించాడు. ముందుగా 100 పేజీలతో 50 కూపన్ పుస్తకాలను ముద్రించాడు. మొత్తం 5000 కూపన్లు అవుతాయని ఒక్కొక్కడి ఐదువందల చొపున ఐదు వేల కూపన్లకు రూ.25,0000/లక్షలు వస్తాయని భావించాడు. అనుకున్నదే తడవుగా విక్రయించడం ప్రారంభించాడు. ఐదు వందలు చెల్లించి కూపన్ తీసుకుంటే వచ్చే జనవరి మాసంలో సంక్రాంతి పండుగకు లాటరీ తీస్తానని డ్రా తగిలన వారికి రూ.30 లక్షలు విలువ చేసే స్థలం ఉచితంగా ఇస్తానని ప్రచారం చేశాడు. ఇందుకు 13 మందిని ఏజెంట్లుగా నియమించుకున్నాడు. వారితో ఒక్కొక్క టోకెన్ కు 50 రూపాయలు కమిషన్ ఇచ్చేవిధంగా ఒప్పందం కుదుర్చుకున్నాడు. వారికి 23 లక్కిడ్రా పుస్తకాలు ఇచ్చి మిగిలినవి తనవద్ద ఉంచుకున్నాడు. ఇప్పటి వరకూ అందరూ కలిసి 533 కూపన్లు విక్రయించారని వాటిద్వారా రూ.2,66,500/లు పొందినట్లు సిఐ కరుణాకర్ తెలిపారు. స్థానికుల నుంచి ఫిర్యాదు రావడంతో దర్యాప్తు ప్రారంభించగా శుక్రవారం వన్‌టౌన్ ఎస్ఐ మౌలానా నేతృత్వంలో తమ సిబ్బంది వినయ్ ఇంటిపై దాడి చేసి అతనిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అతని నుంచి 27 లక్కి డ్రా పుస్తకాలు, 533 కూపన్లు , సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకునేట్లు తెలిపారు. అతనితో పాటు సహకరించిన 13 మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వారిలో రఘునాథపాలెం మండలం కైకొండాయి గూడెం గ్రామాని చెందిన ఎం. వీరభద్రం, ముదిగొండ, అదే మండలం వెంకటాపురం గ్రామాలకు చెందిన ఎస్‌కె. నజీర్ పాషా, కె. కోటేశ్వరరావు, ఖమ్మం చర్చికాంపౌండ్ ప్రాంతానికి చెందిన టి.సందీప్, ఖానాపురం హవేలీకి యూపిహెచ్ కాలనీకి చెందిన పి.సాయితేజా, ఓరుగంటి రాము, కొణిజర్ల మండలం తనికెళ్ల, తుమ్మలపల్లి గ్రామాలకు చెందిన ఇండ్ల రాజూ, బత్తుల వీరబాబు, వైరాకు చెందిన సైదాచారి, నెలకొండపల్లి మండలం మంగాపురం తండాకు చెందిన టి.దేవా, ఖమ్మం అర్బన్ మండలం అల్లీపురానికి చెందిన ఎం.శ్రీను, పంది వెంకన్న, ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట కు చెందిన వెంకటేష్ అలియాస్ వెంకీస్వామి లు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. వీరిని ఖమ్మం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

**- మాటలు నమ్మి మోసపోవద్దు..**

ఎవరైనా తెలియని వారు లక్కిడ్రాలు, స్కింల పేరుతో మోసపూరిత మాటలు నమ్మి నష్టపోవద్దని సిఐ కరుణాకర్ విజ్ఞప్తి చేశారు. స్కింలు, డ్రాల పేరుతో ఎవరైనా ప్రచారం చేస్తూ తరాసపడితే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్లలో కాని డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఆయన నగరవాసులకు సూచించారు. ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# వనజీవి కీర్తిని చాటేందుకు బయోఫిక్




**ప్రజాపక్షం/ఖమ్మం :** వనజీవి కీర్తిని విశ్వ వ్యాప్తంగా చేసేందుకే ఆయన బయోఫిక్ నిర్మాణం చేపట్టినట్లు సినీ నటుడు బ్రహ్మాజీ, దర్శకుడు వేముగంటి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరం శివారులోని నేచర్ వ్యాలీలో వనజీవి రామయ్య చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిథిగా హాజరై క్లాప్ కొట్టారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో బ్రహ్మాజీ, వేముగంటి లు మాట్లాడుతూ కుటుంబం కంటే మొక్కలను ప్రేమిస్తూ మొక్కలను పెంచడమే తన ధ్యేయంగా జీవితాన్ని గడిపిన మహానుభావుడు వనజీవి రామయ్య అన్నారు. ఆ గొప్ప వ్యక్తి కీర్తి భావితరాలకు తెలిసేలా చిత్రాన్ని నిర్మిస్తున్నామన్నారు. ప్రకృతి పరిరక్షణే బాధ్యతగా సినిమాను నిర్మిస్తున్నామన్నారు. సమాజానికి సేవ చేసే లక్ష్యంలోనే వనజీవి రామయ్య సినిమా తీస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నటి నాగరాణి, వనజీవి రామయ్య సతీమణి జానకమ్మ, నిర్మాతలు చంద్రశేఖర్,రమణ, సంగీత దర్శకుడు మోహన్, గుణయాది, సరిపూడి సతీష్, మట్టా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండెచప్పుడు సిపిఐ

**-ఖమ్మంలో జరిగే సభను విజయవంతం చేయండి**
**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నెల్లికంటి సత్యం, బాల నరసింహ**





**ప్రజాపక్షం/ఏన్కూరు :** త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీ సిపిఐ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నెల్లికంటి సత్యం, బాల నరసింహ అన్నారు. సిపిఐ పార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గద్వాల్ నుండి ప్రారంభమైన బస్సు యాత్ర ఖమ్మం మీదుగా శుక్రవారం ఏన్కూరు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి ఏన్కూర్లో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు బస్సు యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రధాన సెంటర్లో ఆగి వారు మాట్లాడుతూ, పేద ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడు సిపిఐ పార్టీ ముందుంటుందని తెలిపారు. స్వాతంత్ర పోరాటం నుండి ఇప్పటివరకు పార్టీకి ఎన్నో త్యాగాల చరిత్ర ఉందని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర సిపిఐ పార్టీ పోషించిందన్నారు. పేద ప్రజల హక్కుల కోసం చట్టసభల్లో ఎన్నో రాజ్యాంగ సవరణలు చేసి కాపాడిన పార్టీ సిపిఐ అని అన్నారు. డిసెంబర్ 26వ తేదీ ఖమ్మం లో జరిగే శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రజలు తరలి రావాలని కోరారు. పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా నిత్యం పేద ప్రజల వెంటనే ఉంటుందని వారు గుర్తు చేశారు. ఈ బస్సు జాతలో జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎర్రబాబు, మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, జిల్లా నాయకులు అమరనేని వీరభద్రం, నాయకులు తెప్పల సత్యం, బానోతు రాంబాబు, మాదినేని వెంకన్న, పొన్నం రాంబాబు, స్వర్ణ నగర రావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ఖమ్మం :** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిడబ్ల్యూజెఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డికి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్త నియమ నిబంధనలు రూపొందించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, కోశాధికారి వెంకటేశ్వర్లు, రాష్ట్ర సమితి సభ్యులు రామయ్య, నాయకులు అంజయ్య, శ్రీనివాస్, చేబ్రోలు నారాయణ, కె. శ్రీనివాస్, రుషి, షరీఫ్, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ బస్సుయాత్రకు ఘనస్వాగతం



**-బ్రౌన్స్ కాలేజ్ వద్ద స్వాగతం పలికిన సిపిఐ నాయకులు**
**-బైక్ ర్యాలీతో కొనసాగిన బస్సు యాత్ర**



**ప్రజాపక్షం/వైరా:** సిపిఐ 100 సంవత్సరాల పండుగ ముగింపు సభ నేపద్యంలో చేపట్టిన బస్సు జాతా కార్యక్రమం శుక్రవారం వైరా నియోజకవర్గంలో కొనసాగింది. కొణిజర్ల మండలం తనికెళ్ల సమీపంలోని బ్రౌన్స్ కాలేజ్ వద్ద వైరా నియోజకవర్గ సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఈ బస్సు జాత నాయకులు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలనరసింహ, ఎమ్మెల్సీ నేలకంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి రమేష్, సిపిఐ జిల్లా కార్య సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డితో పాటు పలువురు సిపిఐ జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నుంచి బైక్ ర్యాలీతో బస్సు జాత తనికెళ్ల, కొణిజర్ల, పల్లిపాడు , వైరా స్టేజిపినపాక మీదుగా కొనసాగింది. తనికెళ్ల గ్రామంలో కామ్రేడ్ స్వర్గీయ గడల సీతారామయ్య స్థూపానికి కొణిజర్లలో కామ్రేడ్ స్వర్గీయ దొండపాటి వెంకయ్య స్థూపానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెళికంటి సత్యం, సిపిఐ రాష్ట కార్యవర్గ సభ్యులు బాలనరసింహ మాట్లాడుతూ వంద సంవత్సరాల సిపిఐ ముగింపు సంబరాలు ఒక పండుగలా కొనసాగాలని కొనియాడారు. ఈ నెల౨౬న ఖమ్మంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ముగింపు సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవతం చేయాలని అన్నారు. సిపిఐ పార్టీ ప్రజా ఉద్యమాల్లో 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ ఎన్నో సమస్యల కోసం పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలబడిన పార్టీ అని వారు అన్నారు. ఎంతోమంది అమరులు ప్రజా ఉద్యమాల్లో ప్రాణాలను సైతం వదిలారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల వైరా సిపిఐ నాయకులు యర్ర బాబు, దొండపాటి రమేష్, వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు, పివి.రావు, మనిగ కోటేశ్వరరావు, అచ్చన శ్రీనివాసరావు, మిట్టపల్లి రాఘవరావు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, స్వర్ణ రమేష్, గడల శ్రీనివాసరావు, కమ్మపాటి వెంకన్న, గడల భాస్కర్‌రావు, గారపాటి అశోక్, మూట కొండ, కొండా రామకృష్ణ, బండారు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మండలం మధిర పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, సొసైటీ అధ్యక్షులు బిక్కి కృష్ణప్రసాద్, తహశీల్దార్ ఆర్.రాంబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ధాన్యం దిగుబడి ఎలా ఉంది అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రైతులకు న్యాయమైన మద్దతు ధర, సమయానికి కొనుగోలు, పారదర్శక వ్యవస్థ అందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. ఎగ్రేడ్ రకానికి రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర కల్పిస్తుందని, సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తుందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఓ కనకం సాయిదీక్షిత్, ఎఇఓ అమృత, సొసైటీ సిఇఓ దామ శ్రీనివాసరావు, ఎఎంసి వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి , టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల రమణగుప్తా, ఎఎంసి డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, షేక్. షన్ను, వేల్పుల చెంచయ్య, ఆత్మ డైరెక్టర్ గోపాలరావు, నాయకులు కర్నాటి రామారావు, పత్తేపురపు సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# యంత్రాలతో కూలీల జీవితాలు కుదేలు

**- ఏఐయుకేఎస్ రాష్ట్ర నాయకులు గుర్రం**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** వ్యవసాయ రంగంలో యంత్రాలు రావడంతో పెట్టుబడిదారి విధానం పెరిగి కులీల జీవితాలు కుదేలయ్యాయని, అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య అన్నారు. శుక్రవారం ఖమ్మంరూరల్ మండలం ఎం,వెంకటాయపాలెం గ్రామంలో సంఘం పాలేరుడివిజన్ ప్రథమ మహాసభను కందాల నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు అమలు కాని హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరిస్తున్నాయని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోడీ కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ, పేదల కష్టాన్ని వారికి దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజల మధ్య మత విద్వేశాలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చి రాజ్యంగ వ్యతిరేక పాలనను సాగిస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందారన్నారు. తొలుత సభకు ముందు సంఘం జెండాను డివిజన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య, జిల్లా అధ్యక్షులు రేపాకుల శివలింగం, నాయకులు మలీదు నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు, ఎడ్లపల్లి ఉపేందర్, ఎడిఎస్‌యు నాయకులు తిమ్మిడి రఘుబాబు, కుర్ర వెంకన్న, పిఓడబ్ల్యు నాయకురాలు బందెల లలిత, వీర్ల సూరమ్మ, వెంకట అప్పారావు, చిర్రా బిక్షం, వెంకన్న, సీత రాములు, జానీ, నరసయ్య, రాజు, ఎంకన్న, సంపత్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జిఎంను కలిసిన ఎఐటియుసి బృందం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ నందు ఏఐటీయూసీ సత్తుపల్లి బ్రాంచ్ ఆఫీస్ బేరర్స్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశం అనంతరం సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఏఐటియూసి బృందం సత్తుపల్లి బ్రాంచి సెక్రెటరీ సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో కలిసి, జే.వి.ఆర్ కిష్టారం ఓసిలతో పాటు, పివి నరసింహరావు కాలనీ లో ఉన్న స్థానిక సమస్యలను వివరించి,పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిఎం శ్రీనివాస్ సానుకూలంగా స్పందించినట్లు ఏఐటియూసి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సూర్య ప్రకాష్, బ్రాంచి ఆర్గనైజింగ్ సెక్రటరీ భరణి, బ్రాంచి ట్రెజరర్ దమ్మాలపాటి నరసింహారావు, జేవిఆర్ఓసి ఫిట్ సెక్రటరీ నరసింహారావు, బ్రాంచి ఆఫీస్ బేరర్ బి సుధాకర్ తదితరులున్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మెయిన్‌రోడ్డులో అపోలో మెడికల్ షాపు నందు శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని మధిర మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపోలో మెడికల్స్ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని మధిర పట్టణ వాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా అపోలో వారి రకరకాల ఉత్పత్తులు డిస్కౌంట్ ధరలకు విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్తా, మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నర్సింహామూర్తి, అపోలో మేనేజర్ రవీంద్రరెడ్డి, ఎగ్జిక్యూటీవ్ మురళీ, తెలంగాణ క్యాంప్ ఇన్‌చార్జి అనురాగ్ పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో సైన్స్‌దే కీలక పాత్ర



**ప్రజాపక్షం/మధిర :** సమాజ అభివృద్ధిలో మూఢనమ్మకాల తరిమివేతలో సైన్స్‌దే కీలక పాత్ర అని జాన విజ్ఞాన వేదిక మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. విజయ కుమార్, అజ్మీర్ రవి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పా ఠశాల నందు జన విజ్ఞాన వేదిక మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టును మండల ఎంఇఓ వై.ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారం భించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం ప్రగతి కోసం స్వావలంబన కోసం సైన్స్ పేరుతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 7వ తేదీన పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలుగా నిలిచిన విద్యార్థులతో ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు స్థానిక సిపిఎస్ జిహెచ్ఎస్ మధిర నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ వై.ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగాలు విద్యార్థులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో జెవివి మండల పూర్వ అధ్యక్షులు ధనిశెట్టి భాస్కర్‌రావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైకిల్ రైడ్‌లో గోపి ప్రతిభ



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తెల్దార్‌పల్లికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు తమ్మినేని నవీన్ గన్‌మెన్ రేగళ్ల గోపి సైకిల్ రైడ్‌లో ప్రతిభ చాటాడు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని, కేంద్ర ప్రభు త్వం ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా సౌజన్యంతో 31 అక్టోబర్ నుంచి 17 నవంబర్ వరకు 16 రోజులు సైకిల్ రైడ్‌ను నిర్వహించారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సాగిన ఈ పోటీలలో 4249 కిలోమీటర్ల సైకిల్ రైడ్ చేశాడు. ఈ సందర్భంగా తన నివాసంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి తమ్మినేని నవీన్ మెమోంటాను అందజేసి పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే మద్దులపల్లి గ్రామంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు తన నివాసంలో గోపిని సత్కరించారు.ఈ కార్యక్రమాలలో గురు నారాయణ, సప్పిడి ప్రభాకర్, తూమాటి గురుమూర్తి, సలవాది రాజేష్, వీరబాబు, రంగారావు, నాగయ్య, గోపయ్య, బాబు, రమేష్, శ్రీను, మహేష్, సైదులు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు

**- జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా రాజు, ప్రవీణ్**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురంలో గల జీవిఆర్ ఫంక్షన్‌హాల్‌లోని యార్ర శ్రీకాంత్, నర్రా రమేష్ ప్రాంగణంలో ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా 47వ మహాసభలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా విద్యారంగ సమస్యలపై వక్తలు కులంకుషంగా చర్చించారు. అనంతరం 27మందితో కూడిన జిల్లా కమిటీని, తొమ్మిది మందితో కూడిన ఆఫీస్ బేరర్స్‌ను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా రాజు, ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు బండి రమేష్, పద్మ, యర్రా శ్రీనివాసరావు, కొమ్ము శ్రీను, ఊరడీ సుదర్శన్‌రెడ్డి, నంద్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్, బొడ్డు మధు, నందిగామ కృష్ణ, పాపిట్ల సత్యనారాయణ, వెంకట్రావు, ఉప్పలయ్య, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, జక్కంపూడి కృష్ణ, భాగం హేమంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేష్, సంగీత, సాయి, వరుణ్, సాయి, సాత్విక్, ఉమేష్, వెంకటేష్, పవన్ పాల్గొన్నారు.

# భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు



ప్రజాపక్షం/ఇల్లందు: భారత కమ్యూనిస్టు శతజయంతి ఉత్సవాలలో భాగంగా నవంబర్ 15 నుండి 25 వరకు తలపెట్టిన ప్రచారంలో భాగంగా శుక్రవారం ఇల్లందు చేరుకున్న బస్సు ప్రచార జాతకు సిపిఐ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్‌కే సాబీర్ పాషా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు స్వతంత్రం కోసం అనంతరం తెలంగాణ సాయుధ పోరాట వెట్టి చాకిరి విముక్తి కోసం బానిసత్వం నుండి భూస్వాములు రజాకర్ల నుండి ప్రజలను విముక్తి కల్పించి, పేద ప్రజలకు లక్షలాది ఎకరాల భూములను పంచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నిరంతరం ప్రజా పోరాటాల్లో నిమగ్నమైన భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రచార జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఖమ్మంలో డిసెంబర్ 26న 5లక్షల మందితో ముగింపు ఉత్సవాలలో పార్టీ శ్రేణులు శ్రేయోభిలాషులు అభిమానులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మారుతున్న రాజకీయాల నేపథ్యంలో ఐదేళ్లు అధికారంలో లేకుంటే కానరకుండా పోయే పార్టీలు ప్రజల అధికారంలో ఉన్నప్పుడు కనీసం ప్రజలు అవసరాలను కూడా తీర్చలేని పార్టీల కన్నా ఈ రోజు వంట గ్యాస్ ధర పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిన నిత్యవసరల ధరలు పెరిగిన ఎల్లప్పుడు కార్మిక వర్గానికి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసేది ఒక కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. మనకు అధికారం ఉన్న లేకున్నా ఈ దేశంలో ప్రజా సమస్యలపై కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజాక్షేత్రంలో ఈ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని అన్నారు. ఈ రోజు అధికారం లేకుంటే రోజుకు జెండా పూటకో పార్టీ మార్చే నాయకులను మనం చూస్తున్నామని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ జెండా భూజాన వేసుకొని మళ్లీ మనకు నీతులు చెప్పడానికి ముందుకు వస్తారని, ఈ రోజు ఇక్కడ స్థానిక నియోజకవర్గం నాయకులను శాసన సభ్యులను మేము అడుగుతున్నాం ఒకప్పుడు కార్మికులతో కళకళలాడిన ఇల్లందు ఈరోజు మూగబోయిందని ఉన్న బొగ్గు బావులు మూతపడి కార్మికులందరూ వేరే చోటుకి ట్రాన్స్ఫర్ అయిపోయాని, మళ్లీ తిరిగి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఈ ప్రాంతంలో చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తూ అభివృద్ధి దిశగా ప్రయాణించడానికి కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు ప్రజావాణిని అసెంబ్లీలో వినిపించడమే కాక ప్రభుత్వంతో మాట్లాడి ఈ ప్రాంత అభివృద్ధజ కోసం కృషి చేయాలని ఈసందర్భంగా వారు గుర్తు చేశారు. అదే విధంగా 21 ఫీట్ ఏరియా సింగరేణి నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ప్రకటించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఈ ప్రాంతాన్ని రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించి, కొమరారం, బోడు, సుదిమల్ల మండలాలుగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి నీటి వనరులు తీసుకువచ్చి ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ఈ ప్రభుత్వంపైన ఉందని వారు అన్నారు. ఈ ప్రచార జాతలో మహబూబాబాద్ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయసామిరెడ్డి, డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాశిరెడ్డి మణికంఠరెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మినారాయణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు బాస శ్రీనివాసరావు, బొప్పిశెట్టి సత్యనారాయణ, బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉమ్మగాని హరీష్, మాజీ కౌన్సిలర్ రవీందర్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి దాసరి రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



ప్రజాపక్షం/నేలకొండపల్లి : విద్యార్థులు మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవడం తోపాటు సమాజాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు, మండల పరిషత్ పర్యవేక్షణ అధికారి సిహెచ్ రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం జన విజ్ఞాన వేదిక నేలకొండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను వారు ప్రారంభించారు. టాలెంట్ టెస్టులో మండల వ్యాప్తంగా 17 ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరెగూడెం గెలుచుకోగా, ద్వితీయ స్థానాన్ని నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తృతీయ స్థానాన్ని సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాల గెలుచుకున్నాయి. ప్రైవేటు పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానాన్ని గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్, ద్వితీయ స్థానాన్ని కొత్త కొత్తూరు ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్, తృతీయ స్థానాన్ని చెరువుమాదారం చైతన్య భారతి విద్యాలయం గెలుచుకున్నాయి. పోటీలలో గెలుపొందిన విజేతలకు జన విజ్ఞాన వేదిక వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్ష కార్యదర్శులు సుంతరమోని నాగార్జున, సిహెచ్ భాస్కర్ రెడ్డి, జిల్లా బాధ్యులు ఎన్ .జయరాజు,ఇ .వెంకటేశ్వర్లు, బి రవి, కన్నెగంటి వెంకటయ్య, బి.తిరుమల ప్రసాద్, పి.రామారావు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు, వేతనాలు మంజూరుకు కృషి చేస్తా



ప్రజాపక్షం/కల్లూరుః పెండింగ్ బిల్లులు, వేతనాలు, పెండింగ్ కోడిగుడ్డు బిల్లులు మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. తల్లాడ లో సిపిఐ జాతరలో ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేశారు. గత సంవత్సరం నుంచి పెండింగ్ బిల్లులు వేతనాలు కోడిగుడ్డు బిల్లులు అందక మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు పడుతూ అప్పులు బారంలో కుంగిపోతున్నామని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు వినతి పత్రం అందజేసిన అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ తప్పనిసరిగా ముఖ్యమంత్రితో మాట్లాడి బిల్లులు వేతనాలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని ఆయన తల్లాడ సిపిఐ జాతాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మటూరి రామకృష్ణ, వేము రాంబాబు, దామాల దయాకర్ రావు, మధ్యాహ్న భోజనం పథకం వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయండి

**-పోడు భూముల కోసం పోరాటం చేసింది సిపిఐనే..**
**-వైరాలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**






ప్రజాపక్షం/వైరాః తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ 100 సంవత్సరాల ముగింపు సభ సందర్భంగా ప్రచార జాతాలు జోగులాంబ గద్వాల జిల్లా నుండి వచ్చినటువంటి ఈ ప్రచార జాతకు స్వాగతం వైరా నియోజకవర్గ సిపిఐ నాయకులు, వైరా మండల డిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ జాతాకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాలనరసింహా, ఎమ్మెల్సీ నేలకుంటి సత్యం, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా పార్టీ కార్యదర్శి సురేష్, సహాయ కార్యదర్శి జితేందర్, వైరా మండల సిపిఐ నాయకులు యామాల గోపాలరావు ఆధ్వర్యంలో స్వాగతం పలకడంతో పాటు శాలువా కప్పి ఘనంగా వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నేలకంటి సత్యం మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఈ వంద సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని భారతదేశంలో అనేక ప్రజా ఉద్యమాలకు కార్మిక కర్షక ప్రజా పోరాటాలకు, సమరశబుల పోరాటాలు నడిపినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఈ దేశం స్వతంత్రం కోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి అనేక పోరాటాలకు నాంది పలికనటువంటి దేశభక్తుల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ ఆనాడు స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీ, ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ మన దేశంలో ఒక సుదీర్ఘంగా ప్రయాణం, లక్షలాది మంది రైతన్న ఉద్యమాలు, నిరుద్యోగ యువకుల ఉద్యమాలు, మహిళా హక్కుల కోసం ఉద్యమాలు, దళిత గిరిజన బలహీన వర్గాల పక్షంగా నిలబడి సరమశీల పోరాటాలకు నాంది పలికిన పార్టీ భారత కమ్యూనిస్టు సిపిఐ వంద సంవత్సరాల ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని సాధజంచిన విజయాలని పోరాటలను వీరుల సాక్షిగా అనేక త్యాగాలతో మనం ఉన్నటువంటి ఎర్రజెండా పార్టీని ఈ వంద సంవత్సరాలు కాదు ఈ దేశంలో ఆర్థిక నూతన సమాజం లక్ష్యం కోసం పనిచేయడానికి ఒక నూతన ఉత్తేజతో ఈ వంద సంవత్సరాల ప్రస్తావాన్ని ప్రతిబింబంగా కమ్యూనిస్టు ఉద్యమానికి రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రేరణగా రేపు ఖమ్మం జిల్లా ఉద్యమాల కమ్యూనిస్టు ఖిలా అనేక త్యాగజనులతోనే నిలబడేటటువంటి ఈ ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభ పెద్ద ఎత్తున జరుగుతుంది. అహంకారంతో కొంతమంది కమ్యూనిస్టు ఎక్కడుందని చెబుతున్నారు. ఈ దేశంలో ముఖ్యంగా దేశం కోసం మరి అదే విధంగా ఈ రాష్ట్రంలో భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటం తర్వాత అనేక ప్రజా ఉద్యమాలు గ్రామగ్రామాన భూస్వాములకు వ్యతిరేకంగా దొరలకు వ్యతిరేకంగా జాకిర్ధారులకు వ్యతిరేకంగా అనేక త్యాగాలతోనే నిలబడ్డటువంటి పార్టీ ఈ దేశంలో ఈ రాష్ట్రంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలహీనం చేయడానికి అనేక ప్రయత్నాలు చేసినా ప్రజల గుండెట్లో నుంచి కదలించలేకపోయారు. గిరిజన వర్గాలు పోడు రైతుల సమస్యల మీద ఆనాడు ప్రభుత్వం, పోడు రైతులను తోచేస్తుంటే ఎర్రజెండా పార్టీ సిపిఐ పార్టీ పెద్ద ఎత్తున ఈ జిల్లాలో ప్డో రైతుల సమస్యల మీద పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీది. భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ఒక సుదీర్ఘ ప్రయాణం జరగబోయే బహిరంగ సభ. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి ఈ రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమానికి నిలబడదతది. ఇవాళ దేశంలో సామాజిక న్యాయనికి బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సమస్యలకు అప్పజెప్పే విధంగా పరిపాలన సాగుతుంది. అందువలన సోదరులారా బిజెపిని గద్దె దించడానికి ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీలు లౌకికవాదులు ప్రజాస్వామికవాదులు కలిసి ముందుకు సాగుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యర్ర బాబు, దొండపాటి రమేష్, మండల కార్యదర్శి యామాల గోపాలరావు, పట్టణ కార్యదర్శి రాఘవరావు, కొండా రామకృష్ణ, మూట కొండ, మున్సిపాలిటీ ఏఐటియుసి నాయకులు రాయపూడి శ్రీను, బోళ్ళ శ్రీను, మరీదు రామాంజనేయులు, అశోక్, బండారుపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికెన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



ప్రజాపక్షం/ఏన్కూరు : ఉమ్మడి ఖమ్మం జిల్లా ట్రైబల్ మీట్ క్రీడా పోటీల్లో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూలపోచారం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎన్నికయ్యారు. అదే విధంగా జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభను కనబరిచి వివిధ క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయికి 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నాగరాజు, సీనియర్ ఉపాధ్యాయులు డిఎస్. నాగేశ్వరరావు లు మాట్లాడుతూ పాల్వంచలోని కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ యందు ఇటీవల జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మాల పోచారం పాఠశాల విద్యార్థులు తొమ్మిది మంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందన్నారు. వారిని ప్రశంసిస్తూ అభినందించారు. పాఠశాలలో పనిచేస్తున్న పి.ఈ.టీ అజ్మీర సుస్మిత కృషి ప్రశంసనీయమన్నారు.డిసెంబర్ నెలలో వేటూరినాగారంలో జరుగు రాష్ట్ర స్థాయి క్రీడల్లో చక్కటి ప్రతిభ చాటి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలని కోరారు. అండర్ 17 కబడ్డీ క్రీడా పోటీల్లో బి.మున్నా, కే.దేవ, బి.మహేందర్, అండర్ 14 కబడ్డీ క్రీడా పోటీల్లో బి.అఖిలాష్, బి.ప్రసాద్, ఆర్.కృష్ణ మణికంఠ, అండర్ 17 వాలీబాల్ క్రీడా పోటీల్లో బి.నందు కుమార్, అండర్ 17 చెస్ పోటీల్లో కే. నరేష్,అండర్ 14 చెస్ పోటీల్లో యస్. విజయ్, క్యారం బోర్డ్ పోటిల్లో బి.వేణుగోపాల్,లాంగ్ జంప్ పోటీల్లో కె.దేవ, 100 మీటర్ల పరుగు పందెంలో బి.నందు కుమార్ లు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను డిప్యూటీ వార్డెన్ బి.రవి, పిఈటీ ఏ.సుస్మిత, ఉపాధ్యాయులు బి.శోభన్, బి.సింగ్యా, బి.రవి, వి.రమేష్, జె.నాగేశ్వరరావు, యం.చందర్ రావు, డి.వెంకటరమణ, హరియా నాయక్, ఉష శ్రీ, పి.శ్రీనివాస్, శ్యామల, సౌందర్య తదితరులు అభినందించారు.

# ఎన్సీసీ క్యాడెట్స్ కృషి అభినందనీయం




ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : ప్రజలలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవబావాన్ని పెంపొందించడంలో నేషనల్ క్యాడెట్ కోర్స్ (ఎన్సీసీ) కృషి అభినందనీయమని శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ పోలీసు సంక్షేమ ఉన్నత పాఠశాల చైర్‌పర్సన్ నిష్ఠాశర్మ అన్నారు. శుక్రవారం 77వ ఎన్సీసీ డే సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన 32 మంది ఎన్సీసీ విద్యార్థులకు ఏగ్రేడ్ సర్టిఫికెట్స్‌ను ఆమె అందజేశారు. అనంతరం మాట్లాడుతూ దేశ నిర్మాణంలో క్యాడెట్లు కీలకమన్నారు. నిస్వార్థ సేవ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఎన్సీసీ ఎంతో దోహదం చేస్తుందన్నారు. ప్రకృత్తి విపత్తులు తలెత్తినప్పుడు క్యాడెట్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొని అపన్నహస్తం అందించాయన్నారు. కొవిడ్ మహమ్మరి సమయంలో వీరు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి కుమారస్వామి, ఆర్ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రాజు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులతోనే హక్కుల సాధన

-మతం పేరుతో ప్రజల మధ్య విభజన
-జిల్లాకు చేరిన సిపిఐ ప్రచార జాతా
-సరిహద్దుల్లో ఘన స్వాగతం
-పలు చోట్ల సభలు








**ప్రజాపక్షం/ఖమ్మం :** కమ్యూనిస్టులతోనే అనేక హక్కులు సాధించబడ్డాయని భూ పంపిణీ, బ్యాంకుల జాతీయకరణ సహా అనేక చారిత్రాత్మక ఘట్టాలకు కమ్యూనిస్టుల పోరాటమే కారణమని శాసన మండలి సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లికంటి సత్యం తెలిపారు. వందేళ్ల సుదీర్ఘ పోరాటంలో సామ్రాజ్యవాదానికి స్వాతంత్ర్య అనంతరం తెలంగాణ రాచరికానికి వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టు పార్టీకే ఉందని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్‌లో బయలుదేరిన సిపిఐ శతాబ్ది ఉత్సవ ర్యాలీ శుక్రవారం ఖమ్మం జిల్లాలోకి ప్రవేశించింది. జిల్లా సరిహద్దు పైనంపల్లి వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, కర్నాటి భానుప్రసాద్, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మిడికంటి వెంకటరెడ్డి, ఏనుగు గాంధీ, కూచిపూడి రవి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. జాతాకు నేతృత్వం వహిస్తున్న నెల్లికంటి సత్యం, బాలనర్సింహా, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం, వి.వెంకటాయపాలెం, కొణిజర్ల, వైరా, ఏన్కూరు ద్వారా పయనించి జాతా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించింది. నేలకొండపల్లిలో ఖమ్మం తొలి శాసన సభ్యుడు కర్నాటి కృష్ణయ్య స్మారక స్థూపానికి సిపిఐ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ పార్టీ పతాకాన్ని ఎం. బాలనర్సింహా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభలలో బాగం హేమంతరావు నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాలమల్లేష్ తదితరులు ప్రసంగించారు. సిపిఐ నేతలు మాట్లాడుతూ జాగీర్‌దార్లు, జమీందార్లకు వ్యతిరేకంగా పోరాడి సమాజ చైతన్యానికి కృషి చేసిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. అనేక మంది యోధుల అనన్య త్యాగాలతో ఈ జెండా ఎరుపెక్కిందన్నారు. భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం జరిగిన పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారని ఈ సందర్భంగా సిపిఐ నేతలు తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనుందని పోరాటాల పురిటిగడ్డ ఖమ్మంలో జరిగే ఈసభ భవిష్యత్తు కమ్యూనిస్టు ఉద్యమానికి స్ఫూర్తిగా నిలవనుందన్నారు. పాలకులు అనుసరిస్తున్న విధానాలు, పెరుగుతున్న మతోన్మాదం, ఆర్థిక అంతరాలు, రాజ్యహింస వీటన్నింటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రజల మధ్య విభజనరేఖ తీసుకు వచ్చి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇటువంటి దశలో కమ్యూనిస్టుల అవసరం మరింత పెరుగుతుందని ఆయన తెలిపారు. వందేళ్ల చరిత్రను నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సభ దోహదపడుతుందన్నారు. ముదిగొండలో అంబేడ్కర్ విగ్రహానికి, ముదిగొండ భూ పోరాట అమరుల స్థూపానికి, ఖమ్మం పాత బస్టాండ్ సమీపంలోని సిపిఐ అగ్రనేత నల్లమల గిరిప్రసాద్ స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దారి పొడవునా సిపిఐ పతాకాలను ఆవిష్కరిస్తూ జాతా ముందుకు సాగింది. ఈ జాతాలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె జానిమియా, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్, రావి శివరామకృష్ణ పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, పలువురు జిల్లా కౌన్సిల్ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, నూనె శశిధర్, వరదా నర్సింహారావు, ఎం. వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

---

# స్ఫూర్తి నింపేలా శతాబ్ది సభ : బాగం

-ఖమ్మంలో సిపిఐ ప్రదర్శన





**ప్రజాపక్షం/ఖమ్మం :** వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో అనేక పోరాట విజయాలను సాధించామని ఆ విజయాలను, పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేస్తూ స్ఫూర్తి నింపేలా శతాబ్ది ఉత్సవ ముగింపు సభను నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఖమ్మం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీకి ఒక ప్రత్యేక స్థానం ఉందని ఆయన అన్నారు. గద్వాల్‌లో బయలుదేరిన జాతా ఖమ్మంలోకి ప్రవేశించిన సందర్భంగా సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ప్రకాష్‌నగర్ బ్రిడ్జి వద్ద ఘన స్వాగతం పలికారు. ఖమ్మం పుర వీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన పాత బస్టాండ్‌కు చేరుకున్న తర్వాత తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ విగ్రహానికి శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం పూలమాల వేసి నివాళులర్పించగా పార్టీ పతాకాన్ని బాలనర్సింహా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమానికి ఒక ప్రత్యేకత ఉందని నాటి సాయుధ పోరాటం నుంచి మలిదశ తెలంగాణ పోరాటం వరకు కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటాలు, త్యాగాలు అసామాన్యమైనవన్నారు. భారతదేశంలో ఎక్కడలేనివిధంగా సిపిఐ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో భూ పోరాటాలు జరిగాయని వేలాది మందిని జైళ్లలో బంధించిన భూ పోరాటాలను నడిపిన చరిత్ర ఖమ్మంజిల్లా సిపిఐ సొంతమన్నారు. ఒక పక్క ప్రజల హక్కుల కోసం పోరాడుతూనే మరో పక్క జిల్లా అభివృద్ధి కోసం, జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాల కోసం పోరాడామని ఆయన తెలిపారు. డిసెంబర్ 26న జరిగే సభకు లక్షలాది మంది హాజరు కానున్నారని ఈ చారిత్రిక సభ ఖమ్మం జిల్లా రాజకీయాలలో చిరస్థాయిగా నిలిచిపోనుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యనాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, ఏరియా కార్యదర్శులు నూనె శశిధర్, శింగు నర్సింహారావు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, మహిళా సమాఖ్య నాయకురాలు తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల పాలనలోనే పేదరికం నిర్మూలన సాధ్యం



**ప్రజాపక్షం/ బోనకల్ :** ప్రపంచంలో, భారతదేశంలో కమ్యూనిస్టుల పాలనలోనే పేదరికం నిర్మూలన సాధ్యమైందని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం బోనకల్‌లో మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శుల సమావేశం మండల ఐద్వా కార్యదర్శి జొన్నలగడ్డ సునీత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయనతో పాటు మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ ప్రపంచంలో పేదరికం లేని దేశంగా చైనాను ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని, అదేవిధంగా మన దేశంలో కేరళ రాష్ట్రంలో కూడా కమ్యూనిస్టుల పాలనలో కూడా పేదరికాన్ని పారద్రోలటం జరిగిందని తెలిపారు. పాతర్లపాడులో జరిగిన సామినేని రామారావు హత్య దోషులను పోలీసులు వెంటనే పట్టుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీని నిరూపించుకోవాలని, లేనిపక్షంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చింతలచెర్వు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్, చిట్టిమోదు నాగేశ్వరరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, నిమ్మల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ బస్సు జాతాకు ఘనస్వాగతం



**ప్రజాపక్షం/చింతకాని :** సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ సందర్భంగా గద్వాల నుండి కొత్తగూడెం వరకు నిర్వహించే ప్రచార బస్సు జాతాకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ(ఎంఎల్‌సి) నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నర్సింహా కు వి.వెంకటాయపాలెం వద్ద సిపిఐ చింతకాని మండల సమితి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లికార్జున్, కూచిపూడి రవి, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, మండల నాయకులు సింగారపు సత్యనారాయణ, కొల్లి రవి, నక్కనబోయిన శ్రీను, అమర్లపుడి వెంకన్న, ఆవుల మంగయ్య, పుల్లారావు, షేక్ దస్తగిరి, కొల్లి బాబు, దావిద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన ఎంఇఓ



**ప్రజాపక్షం/ బోనకల్ :** బోనకల్‌లోని ఎంజెపి టిబిసిడబ్ల్యుఆర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎంఇఓ దామాల పుల్లయ్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, రికార్డులు, మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు స్పెషల్ యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గత సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా టెన్త్ లో నూరుశాతం ఫలితాలు సాధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

